ఆశా కార్యకర్తల బస్సుజాత పోస్టర్ ఆవిష్కరణ

రఘునాథపాలెం, డిసెంబర్ 21: ఫిబ్రవరి బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్యకర్తలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్.నవీన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మంచుకొండ గ్రామంలో 15నుంచి 31వ తేదీ వరకు జరిగే ఆశా కార్యకర్తల రాష్ట్ర బస్సుజాత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆశా కార్యకర్తలకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెన్‌ఫిట్స్, ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26న ఖమ్మం చేరుకునే రాష్ట్ర బస్సు జాత కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా కార్యకర్తల యూనియన్ నేతలు జల్లారపు మంగ, విజయ, గీత పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లా స్థాయి బాలికల ఖోఖోలో ప్రథమ బహుమతి

క్రీడాకారులతో అధికారులు

ఎర్రుపాలెం, డిసెంబర్ 21: జిల్లాస్థాయిలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో భాగంగా ఎర్రుపాలెం మండలానికి ఖోఖోలో బాలికల విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. శనివారం జరిగిన పోటీల్లో వివిధ మండలాలకు చెందిన మహిళా క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులను ఎంపీడీవో బీ.సురేందర్, తహసీల్దార్ ఉషాశారద, ఎంఈవో మురళీమోహన్‌రావు, కేపీఆర్ హోమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు మారా బత్తుల జమలయ్య, గూడూరు సత్యనారాయణరెడ్డి, నరాల సాంబశివరావు, త్రిపుర అజీమ్, గోపిరెడ్డి, ఫాతిమా అభినందించారు.

భూపతిరావు కుటుంబాన్ని ఆదుకోవాలి

రఘునాథపాలెం, డిసెంబర్ 21 : మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న రైతు భూపతిరావు కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని శనివారం ఆయన పరామర్శించారు. మిర్చి పంట ఎండిపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. వారి కుటుంబానికి ఉన్న బ్యాంక్ అప్పును పూర్తిగా రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నవీన్‌రెడ్డి, షేక్ బషీరుద్దీన్, ప్రవీన్, సత్యనారాయణ, ప్రతాపనేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సర్వేలో పాల్గొన్న టీచర్స్‌కు అటెండెన్స్ పత్రాలు ఇవ్వాలి

ఖమ్మం రూరల్, డిసెంబర్ 21: సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సెలవు దినాల్లో పనిచేసిన కాలానికి గాను అటెండ్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నార్ల నవీన్ అన్నారు. శనివారం ఎంపీవో పీ రాజారావుకు అసోసియేషన్ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ కార్యదర్శి పణతి మహేష్, ఎన్ శైలజ, లక్ష్మీకుమారి, ఫర్మా, విజయలక్ష్మి, కేశ్యా పాల్గొన్నారు.

న్యూలిటిల్ ఫ్లవర్‌లో సెమీ క్రిస్మస్

వైరాటౌన్, డిసెంబర్ 21: వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యేసుక్రీస్తు జన్మించిన పశువుల పాకను ఏర్పాటు చేసి బాలయేసును అందులో ఉంచారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు యేసుక్రీస్తును స్తుతించగా పాటలు పాడి నృత్యాలు ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ.. యేసుక్రీస్తు డిసెంబర్ 25, క్రీస్తు పుట్టిన రోజును పురస్కరించుకొని మనం క్రిస్మస్ ఆనందంగా జరుపుకుంటున్నాం. క్రిస్మస్ పండుగ శాంతి, సంతోషం, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని, సాటి మనిషిపై దయ, కరుణ, జాలి కలిగి ఉండాలన్నారు.

కూసుమంచిలో సెమీ క్రిస్మస్

కూసుమంచి, డిసెంబర్ 21: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కూసుమంచిలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం కార్యాలయ ఇన్‌చార్జి తుంటూరు దయాకర్‌రెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో గడుపుకోవాలని, ఏసు మార్గంలో ధర్మాలను పాటించాలని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు, హరినాథబాబు, తహసీల్దార్ కరుణశ్రీ, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, సంఘ కాపరులు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

మధిర, డిసెంబర్ 21: ప్రతి మహిళ ఆర్థికంగా తన కాళ్ల మీద నిలబడాలని శ్రీనిధి కళాశాల చైర్మన్ వై.అనిల్‌కుమార్‌నెహ్రూ అన్నారు. శనివారం శ్రీనిధి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మధిర మహిళా స్కిల్ శక్తి కార్యక్రమం ఈ నెల 14, 15, 16 తేదీల్లో జరిగిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్న మహిళలందరికీ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో రూపొందించి మీ ముందుకు వస్తామని, ఎటువంటి రుసుము లేకుండా ప్రతి మహిళలకు శిక్షణ ఇచ్చి వారి ఆర్థికంగా ఎదగడానికి శ్రీనిధి విద్యాసంస్థల ద్వారా ముందుకు తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్, బ్యూటిషియన్, ఆర్టిస్ట్ ఉష, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీల సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలి

సత్తుపల్లి, డిసెంబర్ 21: మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న సీజనల్ హమాలీల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, కార్మికుడికి రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాదబీమా రూ.10 లక్షలు, సహజ మరణం రూ.5 లక్షలు అందించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తడికమల్ల ఏబు, హమాలీ నాయకులు నాగరాము, వెంకటేశ్వరరావు, ఏచూరి అప్పారావు, ఏచూరి వెంకటేశ్వరరావు, పుల్లయ్య పాల్గొన్నారు.

1.5 లక్షల మొక్కలు పెంచే లక్ష్యంగా నర్సరీల ఏర్పాటు

వేంసూరు, డిసెంబర్ 21: మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో 1.5 లక్షల మొక్కలు పెంచే లక్ష్యంగా నర్సరీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీవో రంజిత్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. ఒక్కొక్క పంచాయతీలో 3 నుంచి 5 వేల మొక్కలు పెంచేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మండలంలోని కుంచపర్తి గ్రామపంచాయతీలో నర్సరీని పరిశీలించి సూచనలు చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

సత్తుపల్లి ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

పెనుబల్లి, డిసెంబర్ 21: పెనుబల్లి మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా తెల్లూరి భాను, పండూరి స్వామిని ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు బెజవాడ సాయిశేషు తెలిపారు. ఎస్ఎఫ్ఐ గర్ల్స్ నాయకులు మల్లూరు సత్య, తల్లాడ మండల కార్యదర్శి బొల్లం కార్తీక్, ప్రశాంత్, శివ, కిరణ్, పాల్గొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ

బోనకల్లు, డిసెంబర్ 21: యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఎంఈవో దామాల పుల్లయ్య శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఈ మహాసభలో చర్చించాలని సంఘ నాయకులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, సౌభాగ్యలక్ష్మి, కోటేశ్వరరావు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కేంద్ర మంత్రి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

ఖమ్మం కమాన్‌బజార్: అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు, తిరుమలాయపాలెంలో... , కారేపల్లిలో..

వైరాటౌన్, డిసెంబర్ 21: పార్లమెంటులో అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్‌షాకు కేంద్ర హోంమంత్రి పదవిలో కొనసాగే అర్హత లేదని, తక్షణమే అమిత్‌షాను బర్తరఫ్ చేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో రింగు రోడ్డు సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అంబేద్కర్ చిత్రపటాలు చేతబూని నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, బాణాల శ్రీనివాసరావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్‌రావు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెంలో..

తిరుమలాయపాలెం, డిసెంబర్ 21: బీఆర్ అంబేద్కర్‌పై పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యా ఖ్యలకు నిరసనగా తిరుమలాయపాలెంలో విపక్ష పార్టీల నాయకులు శనివారం బస్టాండ్ సెంటర్లో వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై, బచ్చోడులో ధర్నా నిర్వహించారు. అనంతరం కేంద్రమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్, సీపీ ఎం, సీపీఐ, న్యూమోక్రసీ, ప్రజాపంథ, బీఎస్పీ పార్టీల నాయకులు జక్కుల యాదగిరి, గంట కృష్ణ, కొమ్ము శ్రీను, తిమ్మిడి హనుమంతరావు, ఎన్న బోయిన రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో..

ఖమ్మం కమన్‌బజార్, డిసెంబర్ 21: బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను శనివారం ఖమ్మంలోని బైపాస్ రోడ్డులో సీపీఐ ఆధ్వర్యంలో దహనం చేశారు. పార్టీ జాతీయ సభ్యుడు భాగం హేమంతరావు మాట్లాడుతూ అమిత్‌షా వెనుక మతోన్మాద కుట్ర దాగిఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దండి సురేష్, జానీమియా, శింగు నర్సింహారావు, కళావతి, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

కారేపల్లిలో..

కారేపల్లి, డిసెంబర్ 21: పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం కారేపల్లిలో వామపక్షాల ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు అమిత్‌షా శవయాత్ర నిర్వహించి అనంతరం దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, వై.ప్రకాష్, ఝాన్సీ, కె.నరేంద్ర, వజ్జా రామారావు, ముక్కా సీతారాములు, గుగులోత్ తేజానాయక్, రాకే, ఉమావతి, రేగల్ల మంగయ్య, పిచ్చయ్య, పాపిని నాగేశ్వరరావు, శ్రీరాములు, జడల నాగేశ్వరరావు, ధరావత్ సక్రు, శివానాయక్ పాల్గొన్నారు.

మధిరలో..

మధిర, డిసెంబర్ 21: బీఆర్ అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని సీపీఎం, కాంగ్రెస్, సీపీఐ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మధిర కాంగ్రెస్ కార్యాలయంలో సీపీఐ, కాంగ్రెస్ నాయకులు విలేకరులతో మాట్లాడారు. అమిత్‌షాను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం నాయకులు మడుపల్లి గోపాలరావు, శీలం నర్సింహారావు, పడకంటి మురళీ, తలపోలు రాధాకృష్ణ, పల్లికంటి విల్సన్, పెంటి వెంకట్రావు, ఊట్ల కొండలరావు, కాంగ్రెస్ నాయకులు చావా వేణు, అద్దంకి రవికుమార్, రామారావు, జహంగీర్, శ్రీను, సీపీఐ నాయకులు బెజవాడ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో గణిత దినోత్సవ వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 21: గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ప్రైవేట్ స్కూల్స్‌లో శనివారం గణిత దినోత్సవ వేడుకలను నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్విజ్ పోటీలు, గణిత నమూనాలు ప్రదర్శించారు. గీతాంజలి పాఠశాలలో కరస్పాండెంట్ టీవీ అప్పారావు, డైరెక్టర్స్ టీ పద్మ, టీ అరుణ్ పాల్గొన్నారు. త్రివేణి పాఠశాలలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. రెజొనెన్స్ ఇన్నోలో డైరెక్టర్స్ ఆర్‌వీ నాగేంద్రకుమార్, నీలిమ, శ్రీధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రియేటివ్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ బిజ్జాల కమలాకర్, డైరెక్టర్ కౌషిక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రెజొనెన్స్‌శ్రీనగర్ పాఠశాలలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు, డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. సర్వజ్ఞ పాఠశాలలో డైరెక్టర్స్ రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, నీలిమా, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 21: కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక గౌరవం కోసం పోరాడుతున్న సమగ్రశిక్ష అభియాన్ ఉద్యోగుల ఉద్యమానికి బాసటగా నిలుస్తానని సమస్య పరిష్కారం అయ్యేంత వరకు శక్తివంచన కృషి చేస్తానని సీపీఎస్ ఈయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కొలిపాక వెంకటస్వామి అన్నారు. కలెక్టరేట్ రిలే దీక్షలో పాల్గొని మద్దతిచ్చారు. సీసీఓగా చేస్తూ మృతిచెందిన హైమావతి కుటుంబానికి రూ.10 వేల సాయం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు చంద్రకం టి శశిధర్, చర్ల శ్రీనివాసరావు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

కేజీబీవీ ఎదుట విద్యార్థుల ధర్నా

తిరుమలాయపాలెం, డిసెంబర్ 21: కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం తిరుమలాయపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినీలు ధర్నా చేపట్టారు. 15రోజులుగా ఉద్యోగులు సమ్మె చేస్తుండడంతో కేజీబీవీల్లో విద్యాబోధన నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి విద్యాబోధన పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

సత్తుపల్లి, డిసెంబర్ 21: పట్టణంలోని ఐపీడీఎస్ 33/11 కేవీ. సబ్‌స్టేషన్ పరిధిలో కాకర్లపల్లి రోడ్డు ఫీడర్ మరమ్మతులు నిర్వహిస్తున్నందున ఆదివారం ఉదయం 9:00 నుంచి 11:00 గంటల వరకు మసీదు రోడ్డు, ఖురేష్ సైకిల్‌షాపురోడ్డు, కాకర్లపల్లి రోడ్డు, శివసాయినగర్, వాయుపుత్రనగర్, హనుమాన్‌నగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఏఈ శరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

తిరుమలాయపాలెం: ధ్యానం చేస్తున్న విద్యార్థులు అధ్యాపకులు, వైరాటౌన్: యోగా చేస్తున్న విద్యార్థులు

ఖమ్మం రూరల్, డిసెంబర్ 21: ధాన్యంతోనే ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని జిల్లా జైలు పర్యవేక్షణ అధికారి ఏ శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలోని రామన్నపేటలోగల సబ్ జైల్‌లో 'ఆర్ట్ ఆఫ్ లీవింగ్ సంస్థ' ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని ధ్యాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధాన్యం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లీవింగ్ బాధ్యులు వెంకట్, కే వెంకట్, కోటేశ్వరరావు, శ్రీలత, కే మమత, జైలర్ జీ లక్ష్మీనారాయణ, డిప్యూటీ జైలర్ సుభాశ్. ఖైదీలు పాల్గొన్నారు.

పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

తిరుమలాయపాలెం, డిసెంబర్ 21: మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని జరుపుకున్నారు. రోటరి క్లబ్ సహకారంతో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఖమ్మం ఆధ్వర్యంలో ధ్యాన ప్రక్రియ నిర్వహించారు. కార్యక్రమంలో డీఐఈవో రవి బాబు, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, రోటరీక్లబ్ ఖమ్మం ప్రెసిడెంట్ రవీందర్‌నాథ్, వెంకట్, అధ్యాపకులు పాల్గొన్నారు.

యోగాతో ఏకాగ్రత సాధించవచ్చు

వైరాటౌన్, డిసెంబర్ 21: విద్యార్థులు యోగాతో ఏకాగ్రత సాధించవచ్చని అధ్యాపకులు, యోగా శిక్షకుడు గుజ్జూరు శ్రీనివాస్ తెలిపారు. అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ధ్యాన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రిన్సిపాల్ ఎల్.నవీనజ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల జీవన విధానంలో యోగా భాగం కావాలని కోరారు. కార్యక్రమంలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో..

వైరాటౌన్, డిసెంబర్ 21: జడ్పీహెచ్ఎస్ ఏన్కూరు పాఠశాలలో ఇంటర్నేషనల్ మెడిటేషన్ డే నిర్వహించినట్లు హెచ్ఎం కే సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 నిముషాలు శ్వాస మీద ధ్యాస మెడిటేషన్‌లో కూర్చోబెట్టడం ద్వారా విద్యార్థులకు ఎటువంటి ప్రయోజనాలు కలుగుతాయో అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో వర్జీనియా, శ్రీధర్, నర్సింహారావు, సులోచన, భీమ్‌సింగ్, శంకర్‌రావు పాల్గొన్నారు.

కళాశాలను సందర్శించిన ఎన్ఏసీసీ బృందం

కళాశాల అధ్యాపకులతో ఎన్‌సీసీ బృందం సభ్యులు

కొణిజర్ల, డిసెంబర్ 21: మండలంలోని తనికెళ్లలో తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలను ఎన్‌సీసీ బృందం సందర్శించింది. కళాశాలలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్ఏసీసీ బృందం కళాశాలలోని అకడమిక్ యాక్టివిటీస్, కోసర్కిలర్ యాక్టివిటీస్, విద్యార్థులను ఆరోగ్యం, వసతిగృహాలు, భోజన సదుపాయాలు, ఇతర సదుపాయాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్ఏసీసీ బృందం చైర్‌పర్సన్ డాక్టర్ నరేష్, కేల్‌వాలా, కోఆర్డినేటర్ డాక్టర్ సీ.తిలకం, మెంబర్ డాక్టర్ భారత్‌ఖండార్, ఓఎస్‌డీ సతీష్‌గౌడ్, కే.నాగార్జునరావు, డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ఎన్.మాధవి, ప్రిన్సిపాల్ డీ.శ్రీవాణి, ఐక్యూఏసీ కోర్డినేటర్ కే.ప్రజ్ఞఐశ్వర్యరాణి, ఏవో కే.చంద్రయ్య, వైస్‌ప్రిన్సిపాల్ ఎం.నవ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

సత్తుపల్లిటౌన్, డిసెంబర్ 21: జూనియర్ న్యాయవాదులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆలిండియా బార్ కౌన్సిల్ సభ్యుడు, హైకోర్టు సీనియర్ న్యాయవాది వీ.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్లూరి ఆడమ్స్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్ న్యాయవాదుల నుంచి వృత్తి మెలుకువలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు పిన్నం రామారావు, ఏజీపీ గొర్ల రామచంద్రారెడ్డి, కంచర్ల వెంకటేశ్వరరావు, షేక్ బుజ్జిసాహేబ్, సోమిశెట్టి శ్రీధర్, రమేశ్, శిరీష, అరుణ, ప్రసాద్‌రెడ్డి, వంకదారు రామకృష్ణ పాల్గొన్నారు.

జాతీయ స్కేటింగ్ పోటీల్లో జయశ్రీసోనకు గోల్డ్ మెడల్

గోల్డ్‌మెడల్, సర్టిఫికెట్‌తో జయశ్రీసోన

పెనుబల్లి, డిసెంబర్ 21: శనివారం ముంబాయిలో జరిగిన నేషనల్ స్కేటింగ్ అండర్–12 బాలికల విభాగంలో జరిగిన పోటీల్లో మండలంలోని వీఎం బంజరకు చెందిన ఇందుమతి, భైరనా గవర్మ దంపతుల కూతురు జయశ్రీ సోన గోల్డ్‌మెడల్ సాధించింది. గోల్డ్‌మెడల్‌తో పాటు, సర్టిఫికెట్‌ను నిర్వాహకులు అందజేశారు. జయశ్రీసోనను జెన్నా రెడ్డి విజయ నర్సింహారెడ్డి, నీలాపు ఉమారాణి, బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, జ్యోతి, రాజిరెడ్డి, శ్యామల, కోచ్ అభినందనలు తెలిపారు.

విన్‌ఫీల్డ్ స్కూల్‌కు బెస్ట్ అవార్డు

స్కూల్ డైరెక్టర్లకు అవార్డు అందజేస్తున్న గవర్నర్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 21 : ఖమ్మం నగరంలోని విన్‌ఫీల్డ్ పాఠశాలకు ది బెస్ట్ స్కూల్ విత్ అకడమిక్ ఎక్స్‌లెన్స్ ఇన్ తెలంగాణ అవార్డు దక్కింది. శనివారం హైదరాబాద్‌లోని తాజ్‌దక్కన్ హోటల్‌లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవశర్మ అవార్డును అందజేశారు. ఏషియా టుడే జాతీయస్థాయిలో నిర్వహించిన ప్రైడ్ ఆఫ్ నేషన్–2024 కార్యక్రమానికి 143 ఎంట్రీల్లో 30 ఎంట్రీలను ప్రైడ్ ఆఫ్ నేషన్‌కు ఎంపిక చేశారు. విద్యారంగంలో అందించిన నాణ్యమైన విద్యకు గుర్తింపుగా ఈ అవార్డు వచ్చినట్లు స్కూల్ డైరెక్టర్లు గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్ తెలిపారు. అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

మిలీనియంలో నాలెడ్జ్ ఫెయిర్

నాలెడ్జ్ ఫెయిర్‌లో పాల్గొన్న డీఈవో సోమశేఖరశర్మ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 21: ఖమ్మం నగరంలోని మిలీనియం స్కూల్‌లో శనివారం నాలెడ్జ్ ఫెయిర్ నిర్వహించారు. డీఈవో సోమశేఖరశర్మ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా ఆవిష్కరణలు చేపట్టాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు, హిందీ, గణితం, సైన్స్ సబ్జెక్ట్‌ల్లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో శైలజాలక్ష్మి, స్కూల్ కరస్పాండెంట్ జాహేద్‌అలీ, బషీర్ అలీ, ప్రిన్సిపాల్ గోహార్ తబుస్సుమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్మార్ట్‌కిడ్జ్‌లో ఘనంగా సైన్స్‌ఫెయిర్

సైన్స్‌ఫెయిర్‌లో పాల్గొన్న డీఎంహెచ్‌వో కళావతిబాయి, కరస్పాండెంట్ కృష్ణచైతన్య

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 21 : ఖమ్మం నగరంలోని స్మార్ట్‌కిడ్జ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇన్‌స్పైర్ చిన్నారుల మేధస్సును చాటిచెప్పింది. డీఎంహెచ్‌వో కళావతిబాయి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఎక్స్‌పోలు దోహదపడతాయన్నారు. ఎక్స్‌పోలో విద్యార్థులు అన్నిరక